క్లుప్తంగా...

మిర్జాల్‌గూడలో ఇఫ్తార్



గౌతంనగర్: ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి దోహదపడుతాయని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ అన్నారు. బుధవారం మిర్జాల్‌గూడలోని ఖుతుబ్‌షాహి మసీదులో కమిటీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, కమిటీ అధ్యక్షులు షేక్ సయ్యద్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



అల్వాల్: ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని నర్ల సురేష్ అన్నారు. బుధవారం మచ్చబొల్లారం మార్కెట్‌లో నర్ల సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ 22 ఏళ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

డ్రైనేజీ లైన్ కోసం ప్రతిపాదనలు సిద్ధం



డ్రైనేజీ లైన్‌ను పరిశీలిస్తున్న జలమండలి ఏఈ వేణుగోపాల్

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ కోసం జలమండలి ఏఈ వేణుగోపాల్ బుధవారం సర్వే నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అశోక్‌నగర్ రేషన్ షాపు బాలయ్య ఇంటి నుంచి టెంట్‌హౌస్ రమేష్ ఇంటి వరకు డ్రైనేజీ లైన్ వేయనున్నారు. దీంతో డ్రైనేజీ సమస్య తీరనుంది. కార్యక్రమంలో స్థానిక నేతలు నాగారం బాబు, నాగేందర్, జగన్, చిన్నదుర్గయ్య, మొసలి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

త్వరగా పూడిక పనులను పూర్తి చేయండి



పూడిక పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: పూడిక పనులను త్వరగా పూర్తిచేయాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం సత్యరాఘవేంద్రకాలనీలో పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని, అలసత్వం వహించకుండా పూర్తిస్థాయిలో పూడిక తొలగించాలన్నారు. ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, కిషోర్, బల్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సింగ్‌రావుకు దళితరత్న అవార్డు



మౌలాలి: మౌలాలికి చెందిన బుద్ధి నర్సింగ్‌రావుకు దళితరత్న అవార్డు లభించింది. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని రవీంద్రభారతిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా బుద్ధి నర్సింగ్‌రావు దళితరత్న అవార్డు అందుకున్నారు. నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బుర్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

మూడేళ్ల అభివృద్ధి ఇదే..

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలో మూడేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మున్సిపల్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణీరెడ్డి, వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు. బ్రోచర్‌లో రోడ్లు, విద్యుత్‌దీపాలు, తాగునీటి సౌకర్యం కోసం చేపట్టిన పనులు, హరితహారం, పార్కుల అభివృద్ధి తదితర అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల వివరాలను పొందుపర్చినట్లు చెప్పారు.

కంటికి వెలుగేది?

అద్దాలతోనే సరి.. ఆపరేషన్లు ఏవీ..? • ఊసేలేదంటున్న బాధితులు

- జిల్లాలో 31,612 మందికి ఆపరేషన్లు అవసరం
- జూన్ 20 వరకు కొనసాగనున్న కార్యక్రమం
- ప్రభుత్వానికి నివేదిస్తున్నామంటున్న వైద్యారోగ్యశాఖ
- వృద్ధులకు తప్పని ఎదురుచూపులు



సాక్షి, మేడ్చల్ జిల్లా: కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. జనవరి 19న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. వచ్చే జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని జీహెచ్‌ఎంసీ మున్సిపల్ సర్కిళ్లతో సహా 13 పురపాలక సంఘాలు, 61 గ్రామ పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి రీడింగ్ అద్దాలను శిబిరాల్లోనే అందజేస్తున్నారు. దూరం చూపు లోపాలున్న బాధితులకు ఆర్డర్ పెట్టి వచ్చిన తర్వాత అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా.. కంటి శస్త్ర చికిత్సల ఊసేలేదని బాధితులు పేర్కొంటున్నా.. వైద్యాధికారులు మాత్రం శస్త్ర చికిత్సల కోసం ప్రత్యేకంగా గుర్తించిన ప్రభుత్వ కంటి ఆసుపత్రులకు నివేదిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

మేడ్చల్ జిల్లాలో 4.73 లక్షల మందికి పరీక్షలు

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఇప్పటి వరకు 4,73,144 మందికి కంటి పరీక్షలు చేశారు. 1,04,396 మందికి కంటి అద్దాలు అందజేశారు. మరో 47,307 కంటి అద్దాలు అవసరం కాగా.. వాటి కోసం ఆర్డర్ ఇచ్చినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 31,612 మందికి శుక్లాలు తదితర శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. ఈ బాధితులు సొంతంగా ప్రైవేటుగా శస్త్రచికిత్సలు చేయించుకోవాలా..? లేక ప్రభుత్వమే చేయిస్తుందా? అన్న అంశంపై స్పష్టత లేదు. అంతేగాక ప్రిస్క్రిప్షన్ (దూరపు చూపు) అద్దాలు అవసరమైన వారికి వాటిని అందివ్వడంలో జాప్యం చోటుచేసుకుంటోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> **శస్త్ర చికిత్సల కోసం నివేదిస్తున్నాం..**
>
> కంటి వెలుగు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో కంటి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వ కంటి ఆసుపత్రులకు ముఖ్యంగా సరోజినీదేవి కంటి ఆస్పత్రికి పంపిస్తున్నాం. అలాగే.. వారి వివరాలు ప్రభుత్వానికి కూడా నివేదిస్తున్నాం. శస్త్రచికిత్సలు ప్రభుత్వమే చేయిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాం.
>
> – డా.పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా

బస్‌పాస్ కౌంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



పెద్ద చర్లపల్లి చౌరస్తాలో మొబైల్ బస్‌పాస్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన బస్‌పాస్ కౌంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో పెద్ద చర్లపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మొబైల్ బస్‌పాస్ కౌంటర్‌ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చర్లపల్లి ప్రాంతానికి చెందిన ప్రయాణికులు, విద్యార్థుల సౌకర్యార్థం బస్‌పాస్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ సేవలను అవసరమైన వారు వినియోగించుకోవాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌంటర్ తెరిచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మహేష్‌కుమార్, వెంకటేష్, అనిల్, బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, రాజుగౌడ్, మురళిగౌడ్, నర్సింహ వంశరాజ్, నజీర్‌బాయ్, అలీబాయ్, కోటిరెడ్డి, భానుచందర్, సోమయ్య, పుష్పలత, శేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు నిధులు కేటాయించాలి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న పాలకవర్గం

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలంటూ బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్‌లు బుధవారం మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. బోడుప్పల్‌లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి త్వరలో కేటీఆర్‌తో కలిసి నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్‌నాయక్, చీరాల నర్సింహ, నేతలు పులకండ్ల జంగారెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం



ఏకవల్యనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

గౌతంనగర్: అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు చేసింది ఏమీలేదని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఏకలవ్యనగర్, ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీవన్‌రెడ్డి, గుత్తి రాంచందర్, పోల్కం వెంకటేష్, వినోద్‌యాదవ్, షేక్, ఆశ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



జవహర్‌నగర్‌లో పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీనగర్, జవహర్‌నగర్‌లో బుధవారం సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు సమస్య పరిష్కారమైందన్నారు. నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, రాజశేఖర్, శ్రీను, సాయి, బ్రహ్మయ్య, శివ, రాము, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

బలరాంనగర్‌లో..

మల్కాజిగిరి:మల్కాజిగిరి డివిజన్ బలరాంనగర్‌లో రూ.33 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీడీ, తాగునీటి పైపులైన్ పనులు పూర్తయిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో సూరజ్‌సింగ్, గోపాల్‌సింగ్, బి.కె.శ్రీనివాస్, శ్యామల, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

కుటుంబానికి ఆర్థిక సాయం



కుషాయిగూడ: కుషాయిగూడ టింబర్ డిపో దుర్ఘటనలో మృతి చెందిన మున్నూరుకాపు కుటుంబానికి ఉప్పల్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ఆర్థిక సాయం ప్రకటించి అండగా నిలిచారు. బుధవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ చేతులమీదుగా మృతుల కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఒంటరైన బాలుడికి సంఘం తరఫున అవసరమైన సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం కో ఆర్డినేటర్ గంథం నాగేశ్వర్‌రావు, అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసారావు, లక్ష్మీకాంతయ్య, సత్తయ్య, శ్రీనివాస్, నవీన్, రాజాబాబు, మహేష్, ఆకుల శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలే విద్యా వ్యవస్థకు బలం



సమావేశంలో ప్రొఫెసర్లు

బోడుప్పల్: పరిశోధనలతోనే విద్యా వ్యవస్థ బలపడుతుందని అరోరా విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ నిమ్మటూరి రమేష్ అన్నారు. పర్వతాపూర్ అరోరా డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో బుధవారం నూతనంగా ప్రవేశాలు పొందిన పీహెచ్‌డీ అభ్యర్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరోరా యూనివర్సిటీలో ముందుగా పరిశోధన విద్యార్థులకు ప్రవేశం కల్పించామని వెల్లడించారు. దేశంలో మొదటిసారిగా టర్మ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ నూతన విద్యా విధానం ద్వారా అభ్యర్థులకు పరిశోధనలో మాత్రమే కాకుండా వివిధ రకాలైన సర్టిఫికేషన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అరోరా గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ శ్రీకాంత్ జట్ల, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీలత, చేపూరి, చంద్రశేఖర్, మహేష్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై పవర్ ప్రజెంటేషన్



సర్టిఫికేట్లను అందజేస్తున్న వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్

మేడిపల్లి: హైదరాబాద్‌లో రీజనల్ సెంటర్ ఫర్ అర్బన్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ వారి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన 'పట్టణ ప్రగతిలో ప్రజాప్రతినిధుల పాత్ర' సెమినార్‌లో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పీర్జాదిగూడలో జరుగుతున్న అభివృద్ధిపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చట్టాలు, స్థానిక సంస్థలు, పాలకవర్గాలు చేయాల్సిన కార్యక్రమాలపై ప్రసంగించారు. అనంతరం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ప్రొఫెసర్ శ్రీనివాస్ చేతులమీదగా సర్టిఫికేట్లు అందజేశారు.

నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా గీతా



భోగ గీతా

మేడిపల్లి: నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా పీర్జాదిగూడకు చెందిన భోగ గీతా నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి



హార్ట్ ఎటాక్‌పై అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి

మేడిపల్లి: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి అన్నారు. మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సర్వేజనా ఫౌండేషన్, నిర్మాణ్ సంయుక్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఆర్, హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్, కుక్కకాటు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రాథమిక చికిత్స ఎలా చేయాలి..? ఆస్పత్రికి తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్వేజనా ఫౌండేషన్ సీఈఓ ప్రవీణ్, డాక్టర్ వేణు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ టీపీ గెలుపు కోసం కృషి చేద్దాం



నియామక పత్రాలను అందజేస్తున్న పాకాల డానియేల్

బోడుప్పల్: వైఎస్‌ఆర్ టీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాకాల డానియేల్ అన్నారు. బోడుప్పల్‌లో బుధవారం జరిగిన వైఎస్‌ఆర్ టీపీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ కో ఆర్డినేటర్ కడారి ప్రదీప్‌రెడ్డితో కలిసి బోడుప్పల్ యువజన విభాగం కో ఆర్డినేటర్‌గా చల్లా కుమార్ వర్మను, మైనార్టీ కో ఆర్డినేటర్‌గా షేక్ సల్మాన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మురుగు సమస్యకు పరిష్కారం



మ్యాన్‌హోల్ శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: కాలనీలో నెలకొన్న మురుగు సమస్యకు కార్పొరేటర్ ప్రభుదాస్ పరిష్కారం చూపారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి బుధవారం ఎయిర్‌టెక్ యంత్రంలో డ్రైనేజీ క్లీన్ చేయించారు. కాలనీవాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరభద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా..



కంటి ఆపరేషన్ చేసుకున్న వారిని పరామర్శిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నాచారం బాబానగర్‌లో సెయింట్ ఏంజెల్స్ పాఠశాలలో నిర్వహించిన మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకొని కంటి ఆపరేషన్ చేసుకున్న వారిని బుధవారం ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శించారు. అనంతరం వారికి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య అందించడంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



కీసర: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం చీర్యాల గ్రామంలోని ఎంఎల్‌ఎన్ కన్వెన్షన్‌లో జరిగిన కీసర మండల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించుకున్నప్పటి నుంచి అన్నిరంగాల్లో పురోగతి సాధించి ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందన్నారు. కేవలం మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక ఈడీ, ఐటీ దాడులు చేస్తూ బీఆర్‌ఎస్ నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి, మోదీకి దమ్ముంటే రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించే విధంగా పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. త్వరలోనే నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. దళిత బంధు పథకాన్ని అర్హులైన వారికి అందించే విధంగా పనిచేయాలని సూచించారు. గడిచిన ఏళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్న మేడ్చల్ నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సమావేశంలో జెడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనాయకులు డాక్టర్ భద్రారెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ, కీసర మండల అధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ జె.సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు ధర్మేందర్, మహేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాధురి, సత్తమ్మ, విమల, అండాలు, రాజు, పెంటయ్య ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు కవిత, వెంకటేష్, నారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన అధికారుల పర్యటన

శామీర్‌పేట్: ఉమ్మడి శామీర్‌పేట మండలంలో బుధవారం కేంద్ర ఉద్యానశాఖ అధికారుల పర్యటించారు. ఇండో ఇజ్రాయిల్ విలేజ్ ఎక్సలెన్స్, సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం(ఎంఐడీఎచ్ – మిషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్) కేంద్ర అధికారులు ఏ.కే.మీనా, చిరాగ్ భాటియాలు మూడుచింతలపల్లి మండలంలోని ఆద్రాస్‌పల్లి, శామీర్‌పేట మండలంలోని బొమ్మరాశిపేట గ్రామాల్లో పర్యటించారు. ఆద్రాస్‌పల్లిలో ఎంఐడీహెచ్ ద్వారా అమలవుతున్న పథకాల గురించి తెలుసుకున్నారు. ఉద్యానశాఖ ప్రధాన కా ర్యాలయం అధికారి ఏడీహెచ్ వేణుగోపాల్, మేడ్చల్ జిల్లా ఉద్యాన అధికారి నీరజగాంధీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏడీహెచ్ అహ్మద్, అధికారులు మహే ష్, రేణుక రైతులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి భాష్యం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులు అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కోమలి

గౌతంనగర్: మల్కాజిగిరి భాష్యం విద్యార్థులకు సీవీ రామన్ యువ మేధావి అవార్డు లభించింది. స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న మాస్టర్ జయదీప్, 8వ తరగతి విద్యార్థి రామ్‌చరణ్, విశల్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ అవార్డును సాధించారు. ఈ సందర్భంగా బుధవారం మల్కాజిగిరి భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల సీఈఓ చైతన్య, జోనల్ ఇన్‌చార్జి మార్కండేయులు, ప్రిన్సిపాల్ కోమలి విద్యార్థులు అభినందించారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి



మల్లాపూర్: నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీని బుధవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ కలిశారు. నాచారం డివిజన్ పరిధిలోని మూడు ముఖ్యమైన పనులపై మేయర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎర్రకుంటలోని హిందూ శ్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దడం, పటేల్‌కుంట చెరువు సుందరీకరణ, చెరువు పక్కన ఓపెన్ జిమ్, రైతు బజార్‌లో మల్టీలెవల్ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని మేయర్‌ను కోరారు. మేయర్ సానుకులంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు.